క్లుప్తంగా

వెంకన్న బ్రహ్మోత్సవాలు

తంబళ్లపల్లె : మండలంలోని కోసువారిపల్లెలో వెలసిన శ్రీప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో 9వ తేదీ శుక్రవారం నుంచి 19వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు కనువిందుగా జరుగుతాయని టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, ఇన్‌స్పెక్టర్ శశ్యంత్‌కుమార్‌లు తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించి భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు మొదలవుతాయన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

బి.కొత్తకోట : నగర పంచాయతీ పరిధి చంద్రమాకులపల్లె సమీపంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో ఐదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీరామ కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఇంటర్‌లో హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూపులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 4, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. అన్నమయ్య, వైఎస్సార్ జిల్లాలకు చెందిన విద్యార్థులు అర్హులని ఈ నెల 23లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

అధికారులకు సన్మానం

పెద్దతిప్పసముద్రం : నూతన తహసీల్దార్, ఎంపీడీవోలుగా నియమితులైన శ్రీనివాసులు, బ్రహ్మానందరెడ్డిలు బాధ్యతలు చేపట్టారు. వారికి బుధవారం ఎంపీపీ మహమూద్, జెడ్పీటీసీ శివన్న, సచివాలయ మండల కన్వీనర్ డ్రిప్ రమణలతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో కార్యం చంద్ర, సుబ్బిరెడ్డి, మంజునాథ్‌రెడ్డి, గిరీస్వామి, పీఎస్ మధు, సాదిక్‌బాషా, కుంచే శ్రీనివాసులు, మహబూబ్‌బాషా, లతీఫ్, వెంకటరమణ, దండి శీనా, రఫి, ఫుజేల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

వాల్మీకిపురం : పీలేరు నియోజకవర్గంలోని కలికిరి 220 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని కలికిరి, కలకడ, వాల్మీకిపురం మండలాల పరిధిలో వచ్చే వారం రోజుల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాసులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని కోరారు. కలికిరి సబ్ స్టేషన్ ఆవరణలో 50 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు గురైందని, ట్రాన్స్‌ఫార్మర్ యథావిధిగా స్థితి కొనసాగాలంటే మరో వారం రోజుల సమయం పట్టవచ్చునని సూచించారు. దీని కారణంగా నాలుగు మండలాల పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరయం కలుగుతుందని వివరించారు.

సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలి

మదనపల్లె సిటీ : ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీలో నైపుణ్య సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు ఇన్నోవేషన్ ప్రాజెక్టులలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సతీష్‌బాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు అన్నదాన కమిటీ సమావేశం

తంబళ్లపల్లె : మండల కేంద్రంలోని ఐటీఐ ఎదురుగా ట్రాన్స్‌కో కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశం జరుగుతుందని మల్లయ్యకొండ అన్నదాన కమిటీ సంఘం అధ్యక్షులు రమణారెడ్డి తెలిపారు. మహాశివరాత్రి పర్వదినాన కొండకు వచ్చే భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటుపై చర్చించడం జరుగుతుందన్నారు. ఏర్పాటు, నిర్వహణ, బాధ్యతల అప్పగింతలపై తీర్మానిస్తారన్నారు. కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని తెలిపారు. అన్నదానం విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు.

కులగణన పూర్తి చేయాలి

పెద్దమండ్యం : మండల పరిధిలోని గ్రామాలలో కులగణన పూర్తి చేయాలని ఎంపీడీవో వెంకటరమణయ్య అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాలలో కులగణన, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై ఆరా తీశారు. కులగణన వందశాతం పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రీధర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలకు సిద్ధం కండి

పీలేరు రూరల్ : సార్వత్రిక ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి చంద్రమౌళి, క్లస్టర్ ఇన్‌చార్జి సామంచి శ్రీనివాస్ అన్నారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాత్తూరి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్, నాయకులు వెంకటరమణ, ప్రశాంత్, పులి నరేంద్రరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, గుణశేఖర్, మహదేవనాయుడు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఆర్డీఓ హరిప్రసాద్

మదనపల్లె : నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ హరిప్రసాద్ అన్నారు. బుధవారం ఆర్డీఓ హరిప్రసాద్, తహసీల్దార్ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ ప్రమీలతో కలిసి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల కోసం వినియోగించే భవనాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, విద్యుత్ సదుపాయం, ఫర్నీచర్, సరైన నేమ్‌బోర్డులు వంటి ఆరు అంశాలు సంతృప్తికరంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన ఓటరు జాబితాను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లడానికి, రావడానికి వేర్వేరు ద్వారాలు లేదా ఒకటే పెద్ద ద్వారం ఉంటే విభజన తప్పనిసరిగా ఉండాలన్నారు. మరుగుదొడ్లను, దివ్యాంగులకు వీలుగా ర్యాంపులు సిద్ధం చేయాలన్నారు. లైటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, అవసరమైన చోట హైమాస్ట్ లైట్లను వినియోగించాలన్నారు. పూర్తిస్థాయిలో ఫర్నీచర్ ఉండేలా చూసుకోవాలన్నారు.


మదనపల్లె : పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ హరిప్రసాద్


కలికిరి :గుట్టపాలెం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ మోహన్

పోలింగ్ కేంద్రాల తనిఖీ

కలికిరి : రానున్న జనరల్ ఎన్నికలకు సంబంధించి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కలికిరి పోలీసులు, అధికారులు మండల పరిధిలోని పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. సీఐ మోహన్ మండలంలోని గుట్టపాళెం పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం, ప్రహరీ, వికలాంగులకు రాంప్, నీటి సదుపాయం తదితరాలను పరిశీలించి, స్థానికులతో మాట్లాడారు. ఎలక్షన్ సెక్టోరియల్ అధికారులు ఆయా పోలింగ్ బూత్‌లను తనిఖీ చేసి వసతులను పరిశీలించారు.

'నులిపురుగుల నిర్మూలన'ను విజయవంతం చేయాలి

తంబళ్లపల్లె : ప్రభుత్వం చిన్నపిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం 9వ తేదీన చేపట్టే డీవార్మింగ్ డేను విజయవంతం చేయాలని స్పెషల్ ఆఫీసర్, జిల్లా అధికారి సందప్ప కోరారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మునికుమార్ మాట్లాడుతూ 19 ఏళ్లలోపు పిల్లలకు కడుపులో నులిపురుగుల నివారణకు అల్‌బెండోజోల్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం తరువాత మాత్రలను పిల్లలచే మింగిస్తే జీర్ణ వ్యవస్థ బాగా పని చేసి ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు.


వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న స్పెషల్ ఆఫీసర్ సందప్ప

కులగణన సర్వే పూర్తి చేయండి

మండలంలో జరుగుతున్న కులగణన సర్వే వేగవంతం చేసి 100 శాతం పూర్తి చేయాలని స్పెషల్ ఆఫీసర్ సందప్ప తెలిపారు. గ్రామ సచివాలయ ఉద్యోగులతో సమీక్ష చేశారు. గ్రామ వలంటీర్ల సహకారంతో ఇంటింటికీ వెళ్లి కులగణన యాప్‌లో పూర్తి సమాచారాన్ని పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో త్యాగరాజు, కార్యాలయ ఏవో ఆనందకుమార్, వైద్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటికీ ఇంటర్‌నెట్ సౌకర్యం

పీలేరు రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటికీ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తామని ఏపీ ఫైబర్‌నెట్ జిల్లా మేనేజర్లు మనోరంజన్‌రెడ్డి, గోవిందరెడ్డి అన్నారు. బుధవారం పీలేరులోని ఎంఎస్‌ఆర్ రెసిడెన్సీ ఫంక్షన్ హాల్‌లో ఏపీ ఫైబర్‌నెట్ అపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు రూ.190లకే ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యారంగంలో సాంకేతిక విద్యకు ప్రాధాన్య పెరిగిందని, 8వ తరగతి విద్యార్థులకు సైతం ప్రభుత్వం ట్యాబులు పంపిణీ చేసి ఆన్‌లైన్ పాఠాలు అందుబాటులో తెచ్చిందన్నారు. అలాగే వర్క్ ఫ్రమ్‌హోమ్ విధానంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల సంఖ్య పెరిగిందన్నారు. వారందరికీ ఉపయోగపడేలా ఇంటర్‌నెట్ సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, అన్నమయ్య జిల్లాల ఆపరేటర్లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీ ఫైబర్‌నెట్ జిల్లా మేనేజర్లు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

పీలేరు : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని నారీ శక్తి అవార్డు గ్రహీత రాధాదేవి అన్నారు. బుధవారం స్థానిక సీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారితపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతులు అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. తమకు ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని, అందులో రాణించాలని ఆకాంక్షించారు. మహిళలు తాము తక్కువ అనే భావనను మనస్సులో రానీయకుండా ముందుకు దూసుకుపోవాలని పేర్కొన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలు అవకాశాల్లో కూడా సగభాగం పంచుకున్నప్పుడే మహిళా సాధికారిత వెల్లివిరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్యం, బోదేషావలి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాధాదేవి

శ్రీరెడ్డెమ్మకొండ ఆలయ నిర్మాణానికి విరాళం

గుర్రంకొండ : మండలంలోని చెర్లోపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రెడ్డెమ్మకొండ ఆలయ పునర్నిర్మాణానికి సదుం మండలం పిడిగోగులవారిపల్లెకు చెందిన కదిరప్ప దంపతులు వారి కుమారుడు భార్గవ కార్తికేయ పేరు మీద రూ.25 వేలు విరాళంగా అందజేశారు. బుధవారం ఆలయానికి విచ్చేసిన దాతలచే ఆలయ అధికారులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. దాతలకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దాతలు కదిరప్ప దంపతులు రూ.25 వేలు ఈవో మంజులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


విరాళాన్ని ఈవోకు అందజేస్తున్న దాతలు

కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకోవాలి

కలకడ : ఎర్రచందనం స్మగ్లర్ల చేతిలో గాయపడి మృతి చెందిన కానిస్టేబుల్ గణేష్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ పాత్తూరి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం కలకడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎర్రచందనం స్మగ్లర్‌లపై శాఖాపరమైన అన్ని చర్యలు తీసుకుని, అందుకు సూత్రదారులపై పిడియాక్ట్ నమోదు చేయాలన్నారు. విచారణను సీబీసీఐడీకి అప్పగించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, సూత్రదారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఆంజినేయులు, జిల్లా కార్యదర్శి చిన్నమనాయుడు, నాయకులు శ్రీనివాసులురెడ్డి, రామాంజులు, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల ఆరోగ్యం.. దేశానికి సౌభాగ్యం

పీలేరు : బాలల ఆరోగ్యం దేశానికి సౌభాగ్యమని జిల్లా ఆర్‌బీఎస్‌కే అండ్ ఎన్‌సీడీ అధికారి డాక్టర్ శివప్రతాప్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహణ, సూక్ష్మ ప్రణాళికపై సూచనలు, సలహాలు ఇచ్చారు. 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు అందరికీ వంద శాతం ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్‌కుమార్, డాక్టర్ రమేష్‌రెడ్డి, ఎంఈవో లోకనాథ్‌రెడ్డి, ఏవో సతీష్, సీహెచ్‌వో జయలక్ష్మి పాల్గొనారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఆర్‌బీఎస్‌కే అండ్ ఎన్‌సీడీ అధికారి శివప్రతాప్

భక్తిశ్రద్ధలతో శ్రీరామకోటి మహాశాంతి యజ్ఞం

కలకడ : శ్రీరామకోటి మహాశాంతి యజ్ఞం నిర్వహించడం ద్వారా భక్తులు, దాతలకు పుణ్యప్రాప్తి లభిస్తుందని రామకోటి శాంతి దూతలు, భజన భక్తులు అన్నారు. బుధవారం మండలంలోని నడిమిచెర్ల పంచాయతీ వడ్డిపల్లెలోని శ్రీరామాలయంలో భక్తిశ్రద్ధలతో శ్రీరామకోటి మహాశాంతి యజ్ఞం నిర్వహించి రామకోటి కీర్తనలు ఆలపించారు. బుధవారం తెల్లవారుజామున ఆలయంలో ప్రారంభమైన రామకోటి భజనలు గురువారం ఉదయం వరకూ కొనసాగుతాయి. శ్రీరామ, జయరామ, జయజయరామ, ప్రాణకోటిరామ కీర్తనలు గ్రామం మొత్తం వినిపించేలా పాటలు పాడారు. దైవసన్నిధిలో చేసే కళాకారుల భజనలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులకు కలకడ ఎంపీపీ శ్రీదేవి, రవికుమార్ దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


రామకోటి కీర్తనలు ఆలపిస్తున్న భక్తులు

సింగిల్‌విండోలో ఈకేవైసీ తప్పనిసరి

కలకడ : మండలంలోని కలకడ వ్యవసాయ సహకార బ్యాంక్ (సింగిల్‌విండో)లో డిపాజిట్‌దారులు, ఖాతాదారులు, రుణం పొందిన వారు విధిగా ఈకేవైసీ (వేలిముద్రలు) వేడయం తప్పనిసరి అని ఆ బ్యాంక్ కలకడ శాఖ అధ్యక్షులు వెంకటరమణరెడ్డి, కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. బుధవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో హాజరైన రైతులతో వారు మాట్లాడారు. కేంద్ర సహకార మంత్రిత్వశాఖ వారు సహకార సంస్కరణలలో భాగంగా మదనపల్లె సబ్ డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి ఆదేశాల మేరకు సొసైటీల కంప్యూటరీకరణ, డిజిటలైజేషన్ చేయుటకు సంఘంలోని సభ్యులు ఖాతాదారులు, రుణాలు పొందిన వారు, డిపాజిట్‌దారులు 12వ తేదీలోపు రెండు పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకురావాలని కోరారు. తద్వారా ఆన్‌లైన్ రుణాలు తెలుసుకోవడం, రాయితీ, ప్రభుత్వం అందించే వడ్డీరాయితీ, ప్రకటిస్తే రుణమాఫీ వంటివి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

ఆర్టీసీ సిబ్బంది సమయం పాటించాలి

మదనపల్లె సిటీ : సమయం పాటించి ప్రయాణికుల మన్ననలు పొందాలని ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సి నిరంజన్ అన్నారు. బుధవారం స్థానిక టు డిపో గ్యారేజీ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్లు, కండక్టర్లు మద్యం సేవించి డ్యూటీలకు హాజరు కాకూడదన్నారు. కెఎంపిఎల్, ఈపీకె పెంచడానికి కృషి చేయాలన్నారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నగదు బహుమతులు పొందిన కండక్టర్లు బిఎస్ఎస్ రెడ్డి, బి.చలపతి, టీఏ ఖాన్, డ్రైవర్లు ఆర్‌ఎల్ రెడ్డి, నారాయణలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సీఐ గీత, లచ్చారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న డీఎం నిరంజన్

రేపు టమాట సాగుపై అవగాహన

కురబలకోట : రైతుల కలల పంట టమాట సాగుపై మండలంలోని అంగళ్లు భారత్ కల్యాణ మండపంలో శుక్రవారం ఉదయం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు రీజినల్ ఆఫీసర్ సి.గంగాధరం తెలిపారు. నిపుణులైన వారిచే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. టమాట రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

బాధ్యతల స్వీకరణ

గుర్రంకొండ : గుర్రంకొండ నూతన ఎంపీడీవోగా జగదీశ్వర్‌రెడ్డి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న వెంకటేశులు బదిలీపై నెల్లూరు జిల్లాకు వెళ్లారు. వైఎస్సార్ జిల్లా దువ్వూరు మండల ఎంపీడీవోగా పని చేస్తున్న జగదీశ్వర్‌రెడ్డి బదిలీపై గుర్రంకొండకు వచ్చారు. ఆయన బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.


జగదీశ్వర్‌రెడ్డి

కేవీపల్లె ఎంపీడీవోగా..

కేవీపల్లె : కేవీపల్లె ఎంపీడీవోగా రెడ్డెయ్య బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ ఎంపీడీవోగా పని చేస్తున్న ఉపేంద్రరెడ్డి బదిలీపై పీలేరుకు వెళ్లారు. ఒంటిమిట్టలో ఎంపీడీవోగా పని చేస్తున్న రెడ్డెయ్య బదిలీపై కేవీపల్లెకు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.


రెడ్డెయ్య

నిమ్మనపల్లె ఎంపీడీవోగా..

నిమ్మనపల్లె : నిమ్మనపల్లె ఎంపీడీవోగా బి.మైథిలి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వైఎస్ఆర్ జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం ఎంపీడీవోగా పని చేస్తున్న ఆమెను ఇటీవల జరిగిన ఎన్నికల బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లాకు కేటాయించారు. ఆమెకు జిల్లా అధికారులు నిమ్మనపల్లె మండలం ఎంపీడీవోగా బదిలీ చేయడంతో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె 2007లో కొంత కాలం పాటు ఇక్కడ ఎంపీడీవోగా పని చేశారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తున్న శేషగిరి రావు నెల్లూరు జిల్లా సంగం మండలానికి బదిలీ అయ్యారు.


బి.మైథిలి

పెద్దతిప్పసముద్రం ఎంపీడీవోగా..

పెద్దతిప్పసముద్రం : పెద్దతిప్పసముద్రం ఎంపీడీవోగా బ్రహ్మానందరెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. గుర్రంకొండలో ఈవోఆర్డీగా పని చేస్తూ ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.


బ్రహ్మానందరెడ్డి

వాల్మీకిపురం ఎంపీడీవోగా..

వాల్మీకిపురం : వాల్మీకిపురం ఎంపీడీవోగా సుధాకర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. రామసముద్రం ఎంపీడీవోగా ఉన్న సుధాకర్‌రెడ్డి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు.


సుధాకర్‌రెడ్డి

ములకలచెరువు తహసీల్దార్‌గా..

ములకలచెరువు : మండల తహసీల్దార్‌గా నియమితులైన అనిల్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలంలో పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు వైఎస్సార్ కడప జిల్లా కొండాపురానికి బదిలీ అయ్యారు.


అనిల్‌కుమార్

గుర్రంకొండ ఎస్‌ఐగా..

గుర్రంకొండ : గుర్రంకొండ రెండవ ఎస్‌ఐగా శ్రీనివాస నాయక్ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. రాయచోటిలో ఎస్‌ఐగా పని చేస్తున్న ఆయన బదిలీపై గుర్రంకొండ పోలీస్‌స్టేషన్ రెండవ ఎస్‌ఐగా వచ్చారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఇందుకోసం ప్రజలు తమవంతు సహకరించాలన్నారు.


శ్రీనివాసనాయక్

ఘనంగా రమాబాయి జయంతి


మదనపల్లె : రమాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బాస్, వీసీకే నాయకులు


పీలేరు రూరల్ : రమాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

మదనపల్లె : స్థానిక బాస్ కార్యాలయంలో వీసీకే, బాస్ సంయుక్తంగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి రమాబాయి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. రమాబాయి అంబేడ్కర్‌పై ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప రాసిన కొత్తపాటను గాయిని భూదేవి ఆలపించారు. మౌర్యన్ మీడియా సమర్పణలో, భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ప్రొడక్షన్‌లో రూపొందించిన ఈ పాటను, వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు చిదంబరం పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తిరుమావళవన్ బుధవారం ఢిల్లీలో రిలీజ్ చేశారు. రమాబాయి జయంతిని ఉద్దేశించి ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప, బాస్ వ్యవస్థాపకుడు పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ రమాబాయి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీసీకే, బాస్ నాయకులు బురుజు రెడ్డిప్రసాద్, సొన్నికంటి రెడ్డెప్ప, రాయల్ సూరి, హైదర్, పవన్ తేజ, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి

పీలేరు రూరల్ : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సతీమణి మాతా రమాబాయి 126వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక చిత్తూరు రోడ్డు మార్గం కోళ్లఫారంలో మాలమహానాడు ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణికుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జీవన గమనానికి రమాబాయి దిక్సూచిగా పని చేశారని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేడ్కర్ సేన నాయకులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు నాయకులు జెట్టి మల్లికార్జున, సి.మల్లికార్జున, రెడ్డెయ్య, సురేంద్ర, వై.మల్లికార్జున, పురుషోత్తం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష

బి.కొత్తకోట : పేదల ఆరోగ్య సంరక్షణ కోసమే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్టు కమిషనర్ పీఆర్.మనోహర్ అన్నారు. బుధవారం స్థానిక నగర పంచాయతీ ఒకటవ సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఔషధాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలను ప్రజల ముంగిటకే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లను చేయిస్తోందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ రమాదేవి, వీఆర్‌ఓ వెంకటరమణ, వెల్ఫేర్ అసిస్టెంట్ మౌలా, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.